# శాతవాహన చరిత్ర

సంపాదకులు

**వకుళాభరణం రామకృష్ణ**

ఎమెస్కో

# విషయసూచిక


1. సాతవాహనుల అధికార మూలాలు 5

   – డా. కె. గోపాలాచారి

2. తొలి సాతవాహనులు 33

   – డా. కె. గోపాలాచారి

3. మలి సాతవాహనులు 53

   – డా. కె. గోపాలాచారి

4. కాలనిర్ణయము 89

   – డా. మారేమండ రామారావు

5. శాతవాహనులు 96

   – సి. సోమసుందరరావు

6. దక్కనులో శాతవాహన సామ్రాజ్యం 122

   – ఉపీందర్ సింగ్

7. సాతవాహన, శాలివాహన, సాతకర్ణి శబ్దములు 127

   – డా. మారేమండ రామారావు

8. మతములు 140

   – డా. మారేమండ రామారావు

9. గౌతమీపుత్ర సాతకర్ణి క్రీ.శ. 78–102 148

   – డా. మారేమండ రామారావు

10. అంధ్ర సామ్రాజ్య క్షీణ, పతనాలు 153

    – భావరాజు వేంకట కృష్ణరావు

# సాతవాహనుల అధికార మూలాలు

– డా. కె. గోపాలాచారి

## సాతవాహన చరిత్రాధ్యయనానికి సామగ్రి

కొన్ని దశాబ్దాల క్రితం బ్రాహ్మీ లిపిలో ఉన్న కొన్ని ప్రాకృత శిలా శాసనాలు, సాహిత్యం కూడ సాతవాహన వంశరాజులనే వారిని పేర్కొనటం జరిగింది; పురాణాలలో ఆంధ్రుల (*ఆంధ్రజాతీయః*) వంశావళులను ప్రస్తావించటాన్నీ కనుగొన్నారు. వీరి పదమతి శాసనాలను ప్రప్రథమంగా జె.బి.బి.ఆర్.ఎ.ఎస్. తన VII వ వాల్యూంలో ప్రకటించింది; తన 'నోటిసెస్' (గమనికలు) లో ఆర్.జి. భండార్కర్ వాటిని అనువదించి, ప్రాచ్యవాదుల లండను కాంగ్రెసు (1874) పత్రాలలో ప్రచురింపచేశాడు (పు.లు 306ff). బూలర్[1] భగవాన్ లాల్ ఇంద్రాజీ[2] డా.ఆర్.జి. భండార్కర్ పఠనాలను, వ్యాఖ్యానాలను మెరుగుపర్చారు; 1906లో ఫ్రెంచి పండితుడు సెనార్, తన పూర్వపండితుల పాండితీ వ్యాఖ్యానాల వెలుగులో మరింత వ్యాఖ్య జోడించటమే కాక, శాసనాల పండిత ప్రచురణ కూడ మనకందించాడు.[3] చిన్నవైనా, చాలా ముఖ్యమైన మొదటి ఐదు సాతవాహనుల తూర్పు దక్కను శాసనాలకు బూలర్[4], బర్గెస్, కోనో[6], సుక్తంకర్[7]లు సంపాదకత్వం వహించారు. జనరల్ కన్నింగ్ హాం, థామస్, ప్రొ. రాప్సన్, భగవాన్ లాల్ ఇంద్రాజీ, రెవరెండ్ స్కాట్ లాంటి అసాధారణ నిపుణత కలిగిన నాణె శాస్త్రవేత్తలు సాతవాహన, క్షత్రప నాణాలనుండి పొందగలిగినంత సమాచారాన్నీ మనకందించారు. పురాణ సాహిత్యచరిత్రపై పర్జిటర్ చేసిన నిర్ధారణలు తరచు ప్రశ్నలకు, సందేహాలకు గురి అయినా, అతడు తను రాసిన "కలియుగపు రాజవంశాలు" (*Dynasties of Kali Age*) లో విషయాన్ని కష్టించి, జాగ్రత్తగా సేకరించి, అధ్యయనం చేశాడు.

ఇంత జరిగినా వలసినంత సామగ్రి లేకపోవటం వల్ల చరిత్రకారుడి పని కష్టతరమయిందని చెప్పటం సత్యదూరం కాదు. సాతవాహన భూభాగాలను చాలా వాటిని ఇంకా శోధించటం జరగలేదు. ఇటీవలనే హైదరాబాదు సంస్థాన పురావస్తు